క్లుప్తంగా

ఉద్యమ కేసులు తొలగించాలి

మహబూబ్‌నగర్ రూరల్: తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యోగులు చేసిన పోరాటం, త్యాగం మరువలేనిదని జాతీయ మాల మహానాడు రాష్ట్ర కో–ఆర్డినేటర్ బ్యాగరి వెంకటస్వామి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అలాంటి ఉద్యోగులపై నమోదైన కేసులు గత ప్రభుత్వం పదేళ్లలో తొలగించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిందని అన్నారు. ప్రస్తుతం ఉద్యోగులకు ఆ కేసులకు సంబంధించిన నోటీసులు రావడంతో భయాందోళనకు గురవుతున్నారని వివరించారు. వారికి ఊరట కలిగించేలా కాంగ్రెస్ ప్రభుత్వం కేసులను ఎత్తివేసి ఉద్యోగులకు స్వేచ్ఛ కల్పించాలని కోరారు.

ప్రొసీడింగ్స్ అందజేత

అడ్డాకుల: నిజాలాపూర్‌లో ఆదివారం స్థానిక కాంగ్రెస్ నాయకులు గ్యాస్ సబ్సిడీకి సంబంధించి లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేశారు. ఎంపీటీసీ మాజీ సభ్యుడు సీజీ.గోవర్ధన్, వి.రాంచందర్, నారాయణ, పల్లె రవీందర్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

అడ్డాకులలో క్రికెట్ పోటీలు ప్రారంభం

అడ్డాకుల: మండల కేంద్రంలోని క్రికెట్ గ్రౌండ్‌లో ఆదివారం అడ్డాకుల ప్రీమియర్ లీగ్(ఏపీఎల్) పేరుతో మండల స్థాయి క్రికెట్ పోటీలు ప్రాంభమయ్యాయి. దసరా పండగను పురస్కరించుకుని కాంగ్రెస్ నాయకులు ఖాజామైనోద్దీన్, గంగుల శ్రీనివాస్‌రెడ్డి, భానుయాదవ్ సహకారంతో పోటీలను ఏర్పాటు చేశారు. డీసీసీ కార్యదర్శి గంగుల విజయమోహన్‌రెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు మద్దూరి జితేందర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, వేఘనాథ్‌లు భారతమాత చిత్రపటానికి పూలమాల వేసి పోటీలను ప్రారంభించారు. పోటీలకు సంబంధించిన జెర్సీలను విడుదల చేసి క్రీడాకారులకు అందజేశారు. దసరా పండుగ వరకు పోటీలు కొనసాగనున్నాయి. ప్రవీణ్‌చారి, రాజు, తిరుపతి యాదవ్, స్టీఫెన్ ఆధ్వర్యంలో పోటీలను నిర్వహిస్తున్నారు.

బాధ్యతల స్వీకరణ



మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: పీఆర్‌టీయూటీఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా మదన్‌మోహన్‌యాదవ్, సుధాకర్‌రెడ్డి ఆదివారం స్థానిక తెలంగాణచౌరస్తాలోని పీఆర్‌టీయూ భవనంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘం పటిష్టానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ముఖ్యంగా ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించి, అందరికీ అండగా ఉంటామన్నారు. అనంతరం కొత్తగా నియమితులైన ఎంఈఓలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు బుచ్చారెడ్డి, గట్టు వెంకట్‌రెడ్డి, గోపాల్‌నాయక్, గోపాల్‌గౌడ్, నాయకులు రఘురాంరెడ్డి, రాజశేఖర్‌గౌడ్, సురేష్‌రెడ్డి, అత్తర్‌అహ్మద్, జయప్రద, అశ్విని చంద్రోశేఖర్, జైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రాజెక్టు రహదారిపై ఆంక్షలు విధించాలి



అమరచింత: ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు ప్రధాన రహదారి భారీ వాహనాల రాకపోకల వల్ల దెబ్బతింటున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. నిత్యం ఈ రహదారిపై వందలాది వాహనాల రాకపోకలు సాగిస్తున్నాయి. జోగుళాంబ గద్వాల జిల్లాతో పాటు పక్క రాష్ట్ర మైన కర్ణాటకలోని రాయచూర్, ఇతర ప్రంతాలకు వెళ్లడానికి ప్రాజెక్టు రహదారి ఉపయోగపడుతోంది. అంతర్రా ష్ట్ర రాకపోకలు అందిస్తున్న ఈ రహదారిపై సిమెంట్ పెచ్చు లూడుతోంది. భారీ వాహనంతో పాటు లారీలలో, వ్యాగన్‌లు ఇసుకతో నిత్యం రవాణా చేస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇసుక రవాణాతో పాటు భారీ వాహనాల రాకపోకలపై అంక్షలు విధించాలని ప్రజలు కోరుతున్నారు.

ఆయకట్టు కళకళ




మరికల్: కోయిల్‌సాగర్ ఆయకట్టు కిందసాగు చేసిన పచ్చని పంటలు పొలాలు చూపరులను ఆకట్టుకుంటున్నాయి. కోయిల్‌సాగర్ కుడి కాల్వ కింద మరికల్, ధన్వాడ మండలాల్లో దాదాపు 8500 ఎకరాల్లో వరిపంటను రైతులు సాగుచేశారు. కను చూపుమేర పచ్చని పంటపొలాలు కనువిందు చేస్తున్నాయి. ఈ సారి అధిక వర్షాలు కురువడంతో రైతులు ప్రాజెక్టు కింద రికార్డు స్థాయిలో వరి సాగుచేశారు. కోయిల్‌సాగర్ కుడి, ఎడమ కాల్వల కింద 12వేల ఎకరాలు ఉండగా కుడికాల్వ కిందనే 8500ఎకరాలకు పైగా సాగుచేశారు.


వీరన్నపేట చౌడేశ్వరి దేవాలయంలో..


మిడ్జిల్‌లో మహాచండీ దేవిగా..


లలితా త్రిపుర సుందరి దేవీగా పర్వతాపూర్ మైసమ్మ


వనదేవి అలంకరణలో శ్రీరేణుక ఎల్లమ్మ అమ్మవారు


విజయ్‌నగర్‌కాలనీలో..


బోయపల్లిలో వనదుర్గాదేవిగా కోట మైసమ్మ అమ్మవారు

జగన్మాత నమోస్తుతే..

సాక్షినెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా దేవిశరన్నరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం అమ్మవారు వివిధ రూపాలలో ఆయా మండపాలు, ఆలయాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. మహాలక్ష్మీ దేవి, వనదుర్గా మాత, కుష్మాండదేవి, అన్నపూర్ణాదేవి రూపాలలో అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు.

● జిల్లా కేంద్రంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారికి, అదేవిధంగా రేణుక ఎల్లమ్మ ఆలయం తదితరచోట్ల కుంకుమార్చన కార్యక్రమాలు చేపట్టారు. మహాలక్ష్మి రూపంలో కొలువుదీరిన శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారిని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి దంపతులు దర్శించుకున్నారు. అదేవిధంగా 16వార్డు బోయపల్లిలో కోట మైసమ్మ అమ్మవారు వనదుర్గాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయం వద్ద వరుసగా రెండోరోజు అన్నప్రసాద వితరణ కొనసాగింది. అదేవిధంగా జడ్చర్ల, రాజాపూర్, దేవరకద్ర, మిడ్జిల్ మండాలల్లోనూ వేడుకలు కొనసాగుతున్నాయి.


జిల్లాకేంద్రంలో శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి దంపతులు


ద్వారకామాయి ఆలయంలో గాయత్రి దేవి అలంకరణలో..


మిడ్జిల్‌లో కుంకుమార్చన


జడ్చర్ల శ్రీగిరిక్షేత్రంలో..


వెంకటేశ్వర కాలనీలో కుంకుమార్చన చేస్తున్న భక్తులు


రాయపల్లిలో ..


జిల్లాకేంద్రం బ్రాహ్మణవాడిలో కుంకుమార్చన


జడ్చర్ల మున్సిపాలిటీ లక్ష్మీనగర్ కాలనీలో..


జడ్చర్ల శ్రీనివాసనగర్‌లో..


దేవరకద్రలో..


లక్ష్మీపల్లిలో ..


చైతన్యనగర్‌లో..


బతుకమ్మ ఆడుతున్న మహిళలు


పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్, భక్తులు

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

జడ్చర్ల: ప్రజలు పట్టణంలో, గ్రామీణ ప్రాంతాలలోని ప్రతి కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సీఐ ఆదిరెడ్డి సూచించారు.ఆదివారం స్థానిక వెంకటేశ్వర కాలనీలో రూ.2.20 లక్షలతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఈ సందర్భంగా ఆయన పరిశీలించారు. కాలనీ వాసులు స్వచ్ఛందంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావడంపై అభినందించారు. నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదపడుతాయని అన్నారు. ఒక సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమన్నారు. అదేవిధంగా సైబర్ నేరగాళ్ల బారిన పడవద్దని తెలిపారు. సాయినగర్ కాలనీలో కూడా సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, రఘురాంరెడ్డి, సురేష్, బాల్‌రెడ్డి, బాల్‌రాజ్, సాయినగర్ అధ్యక్షుడు రమేష్, కార్యదర్శి అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


సీసీ కెమెరాల బిగింపును పరిశీలిస్తున్న సీఐ ఆదిరెడ్డి తదితరులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


అడ్డాకులలో ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

అడ్డాకుల: మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో (2003–04లో పదోతరగతి) పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. నాటి ఉపాధ్యాయులను ఆహ్వానించి సన్మానించారు. ఉపాధ్యాయులు శ్యాంసుందర్, సత్యన్న, నీలకంఠప్ప, శ్రీనివాసులు, అరుణ, శివకుమార్, పూర్వ విద్యార్థులు శ్రీనునాయక్, కావలి రాజు, కటికె రాజు, రవీందర్‌రెడ్డి, శేఖర్, శ్రీనివాసులు, నవీన్, అర్షద్, అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

వేములలో..

వేముల ప్రభుత్వ పాఠశాలలో (2000–2001లో పదోతరగతి) పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఎండీ.గౌడ్, శ్రీనివాస్‌చారి, అంజనేయులు, తిరుపతయ్య, బొబ్బిలి రమేష్, మేరాజ్‌బేగం, కృష్ణవేణి, మమత, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

జిల్లాకేంద్రంలో..

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): ఉమ్మడి జిల్లా కొడంగల్ బీసీ గురుకుల పాఠశాల (2023–24 పదో తరగతి) పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ప్రిన్సిపల్ కేశవులు, జోగిరెడ్డి, నాగేశ్వర్, తిరుపతయ్య, భీమయ్య, బస్వరాజు, అంజయ్య, రామయ్య పాల్గొన్నారు.


వేములలో..


జిల్లాకేంద్రంలో..

రెండు ట్రాక్టర్లు స్వాధీనం

రాజాపూర్: అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను ఆదివారం స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు రాజాపూర్ ఎస్‌ఐ రవి తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. వారి సిబ్బంది సుదర్శన్, రామకృష్ణారెడ్డి పెట్రోలింగ్ చేస్తుండగా కుచ్చర్‌కల్ శివారులోని దుందుభీ వాగులో ఇసుక తరలిస్తున్నట్లు సమాచారం అందింది. దీంతో వారు వెళ్లి ఇసుకతో వస్తున్న ట్రాక్టర్ అడ్డగించారు. డ్రైవర్ నర్సిములు ఎలాంటి పత్రాలు లేవనే సమాధానం చెప్పడంతో ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. అదేవిధంగా రాజాపూర్ శివారులోని కేజీబీవీ సమీపంలో నెంబర్‌లేని ఇసుక ఫిల్లర్ ట్రాక్టర్ ఇంజన్ ఎదురుగా రాగా.. ఎలాంటి పత్రాలు లేవని డ్రైవర్ రవి సమాధానం ఇవ్వడంతో దానిని సైతం స్వాధీనం చేసుకుని కేసునమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

మహబూబ్‌నగర్ క్రైం: అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతిచెందిన ఘటన మహబూబ్‌నగర్ మండలం తాళ్లగడ్డతండాలో ఆదివారం చోటు చేసుకుంది. రూరల్ ఎస్‌ఐ విజయ్‌కుమార్ వివరాల మేరకు.. రాళ్లగడ్డ తండాకు చెందిన బబ్లూ (31) శనివారం రాత్రి భోజనం చేసి ఇంట్లో నిద్రించాడు. తెల్లారే సరికి అతడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. కొన్ని రోజుల నుంచి భార్యాభర్తల మధ్య గొడవలు అవుతున్నాయని.. తన కుమారుడి మృతిపై అనుమానం ఉందని తల్లి సాలెమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

న్యూరిషిలో దసరా సంబరాలు


న్యూరిషి పాఠశాలలో అమ్మవారి రూపాలతో ఆకట్టుకుంటున్న విద్యార్థినులు

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: స్థానిక బాయమ్మతోటలోని న్యూరిషి పాఠశాలలో ఆదివారం దసర సంబరాలు వైభవంగా నిర్వహించారు. విద్యార్థులు తరగతుల వారీగా రంగురంగుల పూలతో బతుకమ్మలను తయారుచేసి ఆటపాటలు, నృత్యాలతో అలరించారు. అలాగే అమ్మవారి తొమ్మిది రూపాలైన బాలాత్రిపుర సుందరి, గాయత్రి, అన్నపూర్ణ, లలితాదేవి, దుర్గామాత, మహాలక్ష్మి, సరస్వతి, మహిషాసురవర్ధిని, చండీ అలంకారాలతో ఎంతగానో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వందన, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదులో వేగం పెంచండి

హన్వాడ: మండలంలో బీజేపీ నాయకులు చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని.. ఈ మేరకు నమోదులో వేగం పెంచాలని మండల అధ్యక్షుడు వెంకటయ్య కోరారు. ఆదివారం మండలకేంద్రంలో కార్యకర్తల సమావేశం జరిగింది. ఈసమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో శక్తికేంద్ర ఇంచార్జీలకు తమకు అప్పగించిన సభ్యత్వనమోదు లక్ష్యాన్ని గడువు లోగా పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా కేంద్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమపథకాలను ప్రతీ ఇంటికి తీసుకెళ్లాలని సూచించారు. పార్టీ జిల్లా కార్యదర్శి కొండ బుచ్చిరెడ్డి, మండల నాయకులు లింగం, రమణారెడ్డి, వెంకటయ్య, వివిధ గ్రామాల నాయకు లు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వెంకటయ్య

అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం


ఉపాధ్యాయులను సత్కరిస్తున్న కోడ్గల్ యాదయ్య

జడ్చర్ల టౌన్: అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని ఆదివారం పట్టణంలో జాతీయసాహిత్య పరిషత్ ఆధ్వర్యంలో ప్రేమ్‌రంగా గార్డెన్స్‌లో పలువురు ఉపాధ్యాయులను సత్కరించారు. జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య హాజరై రిటైర్డ్ ప్రదానోపాధ్యాయులు రాఘవయ్య, లైబ్రేరియన్ జయప్రకాష్, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రవిప్రకాష్, తెలుగు ఉపాధ్యాయుడు అబ్దుల్ అలీం, సుజాత, కూచిపూడి నృత్యకళాకారిణి బిందు మాధవిలను శాలువా, పూలమాలతో సత్కరించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ సతీష్, జాతీయసాహిత్య పరిషత్ బాధ్యులు చిగుళ్లపల్లి పద్మలీల, సంతోషి కిరణ్మయి, దత్తుకుమార్, కృష్ణమోహన్, జానకి రాములు, గోనెల రాధాకృష్ణ, నోముల కృష్ణయ్య, రమణాచార్యులు పాల్గొన్నారు.